


సర్కారు విద్యాసంస్థల్లో చేరికలను పెంచడంతో పాటు మెరుగైన విద్యాబోధన, వసతుల కల్పన లాంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని, కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధనకు చర్యలు చేపడుతున్నామని పాలకులు చెబుతున్న మాటలు.. మాటలుగానే మిగులుతున్నాయి. ప్రభుత్వ బడుల్లో విద్యాప్రమాణాలను నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారుల నియామకం విషయంలో చేస్తున్న నిర్లక్ష్యం కారణంగా లక్ష్యం నీరుగారిపోతోంది. మండలాల వారీగా ఉండాల్సిన పూర్తిస్థాయి విద్యాశాఖ అధికారుల స్థానంలో గెజిటెడ్ హెచ్‌ఎంలకే ఆ బాధ్యతలు అప్పగిస్తుండటం.. అది కూడా ఒక్కొక్కరికి మూడు నుంచి ఆరు మండలాల పర్యవేక్షణ బాధ్యతలు ఇస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఓ వైపు అసలు బాధ్యతలు.. మరోవైపు అదనపు బాధ్యతలతో వారు పర్యవేక్షణలో అవస్థలు పడుతున్నారని, ఫలితంగా సర్కారు విద్యావ్యవస్థ కుంటుపడుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అందరూ.. ఇన్‌చార్జ్‌లే!

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 21 మందికి 78 మండలాల బాధ్యతలు

- ఎంఈవోలుగా అదనపు బాధ్యతల్లో ప్రధానోపాధ్యాయులు
- బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్లినా.. వారే కొనసాగుతున్న దుస్థితి
- పని ఒత్తిడితో కొరవడిన పర్యవేక్షణ
- కుంటుపడుతున్న విద్యావ్యవస్థ

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూన్ 25 : కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా సర్కారు బడుల్లో విద్యాప్రమాణాలను పెంచుతున్నామని, సర్కారు విద్యావ్యవస్థను పటిష్ఠం చేసేందుకు విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నామని పాలకులు చెబుతున్నా.. క్షేత్రస్థాయి పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. విద్యాశాఖలో నూతన నియామకాలు లేక పర్యవేక్షణ కొరవడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రెగ్యులర్ మండల విద్యాశాఖాధికారులు (ఎంఈవో)లు లేకపోవడంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులే ఇన్‌చార్జ్ ఎంఈవోలుగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీంతో ఒకవైపు పనిఒత్తిడి, మరోవైపు పాఠశాలల్లో అదనపు బాధ్యతలతో వారు విధుల నిర్వహణలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 78 మండలాలుండగా ఒక్క రెగ్యులర్ ఎంఈవో కూడా లేరంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇక మొత్తంగా 21మంది హెచ్‌ఎంలు ఆయా మండలాలకు ఇన్‌చార్జ్ ఎంఈవోలుగా కొనసాగడం గమనార్హం.

జిల్లాల వారీగా ఇలా..

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వహించే గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఇన్‌చార్జ్ ఎంఈవోలుగా అదనపు బాధ్యతలు అప్పజెప్పడంతో వివిధ ఫైళ్లపై సంతకాలు పెట్టడానికి కూడా సమయం సరిపోవడంలేదని వాపోతున్నారు. మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలకు ముగ్గురు, వరంగల్ జిల్లాలో 13 మండలాలకు నలుగురు, హన్మకొండ జిల్లాలో 14 మండలాలకు నలుగురు, జనగామ జిల్లాలో 12 మండలాలకు ఇద్దరు, జయశంకర్‌భూపాలపల్లిలో 12 మండలాలకు ఇద్దరు, ములుగు జిల్లాలో 9 మండలాలకు ఆరుగురు ఇలా 78 మండలాలకు 21 మంది ఇన్‌చార్జ్ ఎంఈవోలుగా విధులు నిర్వహిస్తున్నారు.

పేరుకే బదిలీ.. విధులు యథాతథం..

ఎంఈవోల బదిలీలు కూడ ఒక ప్రహసనంగానే మారుతోంది. పేరుకే బదిలీ.. అవుతున్నా.. విధులు మాత్రం యథావిధిగా అవే మండలాల్లో కొనసాగుతున్నాయి. గతేడాది సెప్టెంబరు నెలలో జరిగిన బదిలీల్లో మహబూబాబాద్ జిల్లా నుంచి ముగ్గురు, జనగామ జిల్లాలో ఇద్దరితో పాటు మిగతా జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న కొంత మంది ఎంఈవోలను ఇతర జిల్లాలకు బదిలీచేశారు. అయినప్పటికి వారు పాత జిల్లాల్లోనే మండల విద్యాధికారులుగా విధులు నిర్వహిస్తుండటం విశేషం. అంతేకాకుండా జిల్లాల పునర్విభజన తర్వాత ఏర్పడిన మండలాలకు పాత మండలాల నుంచే ఎంఈవోలు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. సర్వశిక్షా అభియాన్ ద్వారా అమలవుతున్న కార్యక్రమాల పర్యవేక్షణ, స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణ ఎంఈవోల ప్రధాన విధులు. పాఠశాలల్లో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తూనే ఇతర మండలాలకు విద్యాధికారిగా పర్యవేక్షణ చేస్తున్నారు. దీంతో విరామం లేకుండా పనిచేయడంతో ఒత్తిడికి లోనవుతున్నారు. పనిచేస్తున్న ఒక మండలానికి వారానికి ఒక రోజు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందని, మండలంలో జరిగే ప్రత్యేక సమావేశాలకు మాత్రమే హాజరుకావాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ, ఉపాధ్యాయుల అవసరాల రీత్యా అందుబాటులో ఉండకపోవడం, బియ్యాన్ని గోదాముల నుంచి పాఠశాలలకు తరలించేందుకు తీవ్ర ఒత్తిడికి లోనుకావాల్సి వస్తోందని ఆందోళన చెందుతున్నారు.

మండలానికో రెగ్యులర్ ఎంఈవోను నియమించాలి

ఇస్లావత్ లచ్చిరాం, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు



ప్రతీ మండలానికి ఒక రెగ్యులర్ మండల విద్యాధికారిని నియమించాలి. రెగ్యులర్ ఎంఈవోలు లేకపోవడంతో పూర్తిస్థాయిలో పాఠశాలల సందర్శన చేయలేకపోతున్నారు. పాఠశాలల పర్యవేక్షణతో పాటు నిర్ణీత సమయంలో ఉపాధ్యాయుల సమస్యలు కూడా పరిష్కరించడంలో కాలయాపన జరుగుతోంది. ఒక్కో ఎంఈవోకు రెండు నుంచి 8 మండలాల బాధ్యతలు చేపట్టడం ద్వారా పనిఒత్తిడికి లోనవుతూ మానసిక ఆందోళనకు గురవుతున్నారు.

పాఠశాలల పర్యవేక్షణ కొరవడుతోంది

శనిగారపు దేవేంద్ర, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, మహబూబాబాద్



జిల్లాలో రెగ్యులర్ ఎంఈవోలు లేకపోవడంతో పాఠశాలల పర్యవేక్షణ కొరవడుతోంది. మండలానికి ఒక విద్యాధికారిని నియమించడం వలన విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. విద్యాశాఖ సీఎం రేవంత్‌రెడ్డి పరిధిలో ఉన్నందున ఎంఈవోల నియామకంపై నిర్ణయం తీసుకొని విద్యారంగ పటిష్ఠానికి చర్యలు చేపట్టాలి.

పార్లమెంట్‌లో ఎంపీల ప్రమాణ స్వీకారం



పార్లమెంట్‌లో ప్రమాణ స్వీకారం చేస్తున్న మహబూబాబాద్, వరంగల్ లోక్‌సభ సభ్యులు పోరిక బలరాంనాయక్, కడియం కావ్య

హనుమకొండ సిటీ/మహబూబాబాద్ (ఆంధ్రజ్యోతి), జూన్25 : వరంగల్, మహబూబాబాద్ ఎంపీలుగా ఇటీవల ఎన్నికైన డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాంనాయక్ మంగళవారం పార్లమెంట్ భవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. తొలిరోజైన సోమవారం రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ప్రమాణం చేయగా.. రెండోరోజైన మంగళవారం మిగిలిన 15 మంది ఎంపీలు ప్రమాణస్వీకారం చేశారు. వారిలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, పోరిక బలరాంనాయక్ ఉండగా వారితో లోకసభ ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. అయితే వీరిద్దరూ తెలుగులోనే ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకున్న కడియం కావ్య... 'డాక్టర్ కడియం కావ్య అనే నేను' అంటూ ప్రారంభించి 'జై భీమ్.. జై భద్రకాళి.. సేవ్ కానిస్టిట్యూషన్' అంటూ ప్రమాణాన్ని ముగించారు. ఆ తర్వాత ఆ పుస్తకాన్ని ప్రదర్శిస్తూ తన సీటు వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో ఆమె కాంగ్రెస్ అగ్రనేత ఎంపీ రాహుల్‌గాంధీ, ఇతరపెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. ఇక ఎంపీ బలరాంనాయక్ 'జై దుర్గాభవానీ.. జై తెలంగాణ' అంటూ ప్రమాణస్వీకారాన్ని ముగించారు.

పత్తిపాక రోడ్డు విస్తరణ పనుల్లో కదలిక



విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న మునిసిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్, జూన్ 25 : జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్ నుంచి పత్తిపాకరోడ్డు విస్తరణలో పనుల్లో భాగంగా మంగళవారం విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అధికారులు శ్రీకారం చుట్టారు. పత్తిపాక రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డువెంట తవ్వి వదిలేయడంతో అటుగావెళ్లే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా సోమవారం మునిసిపల్ పాలకమండలి సమావేశంలో పత్తిపాక రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి పెండింగ్‌పనులపై కౌన్సిలర్లు సమావేశ దృష్టికి తీసుకురావడంతో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే మురళీనాయక్ అధికారులను ఆదేశించారు. వెంటనే పత్తిపాక రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ అధికారులు నూతన విద్యుత్ పోళ్ల ఏర్పాటుకు డ్రిల్స్ వేశారు. సదరు పనులను మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, విద్యుత్ డీఈ విజయ్ పరిశీలించి, తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం 19వ వార్డు పరిధిలోని రెడ్డిబజారులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఏఈ సురేష్, దౌలాగర్ శశంకర్, అంబాల శివకుమార్, చిదిరాల శరత్, గునిగంటి జగన్, కమలాకర్ పాల్గొన్నారు.

పనుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మామిడాల యశస్వినిరెడ్డి

తొర్రూరు, జూన్25 : ప్రభుత్వం అభివృద్ధి కోసం కేటాయించిన పనుల నిర్వహణ పట్ల అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హెచ్చరించారు. మంగళవారం తొర్రూరులోని క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, రోడ్లు భవనాల అధికారులతో సమీక్ష నిర్వహించి, ఆమె మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్నిగ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా, ఇబ్బందులు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని అంతర్గత రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణం, ఆర్‌అండ్‌బీ రోడ్లలో ప్యాచ్‌వర్క్‌లు తదితర పనులను వేగవంతం చేయాలన్నారు. భగీరథ అధికారులు విధుల పట్లశ్రద్ధ చూపడం లేదని, ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

పెద్దవంగర : చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. పెద్దవంగరలోని రైతువేదికలో లక్ష్యం సేవా సంస్థ సీఈవో తల్లూరి లత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిరుధాన్యాల ఆహార పదార్థాల అవగాహన సదస్సులో పాల్గొని మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున సంఘాలుగా ఏర్పాడి చిరుధాన్యాల ఆహార పదార్థాల తయారు చేసి విక్రయించాలన్నారు. ఎంపీపీ ఎర్ర సబిత వెంకన్న, వైస్ ఎంపీపీ బొమ్మరబోయిన కల్పన రాజు, ఎంపీడీవో వేణుమాధవ్, నార్డు డీడీఎం ఎం.చంద్రశేఖర్, చైర్మన్ శంకర్,కాంగ్రెస్ నాయకులు మురళిగౌడ్, శ్రీనివాస్, వెంకన్న, రవీందర్ రెడ్డి, శ్రీరాం జగదీష్, గోపాల్, సీతారాంనాయక్, లింగమూర్తి, హరిక్రిష్ణ, మహేష్, మహిళలు పాల్గొన్నారు.

'అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి'



గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న సునంద

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూన్25 : అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం ఎస్సై సునంద అన్నారు. మహబూబాబాద్‌లోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం చట్టాలపై అవగాహన, అపరిచితుల పట్ల అప్రమత్తతపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ చెన్నయ్య నేతృత్వంలో విద్యార్థినులకు ఈ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థినులకు సూచించారు. అపరిచితుల నుంచి ఏమైనా ఫోన్‌కాల్స్, వాట్సాప్ కాల్స్‌వస్తే వాటిని ఎత్తవద్దని సూచించారు. మహిళలు ఆపద సమయంలో డయల్ 100 షీటీంకు ఫోన్ చేయాలన్నారు. సైబర్ నేరాలు, ఫోక్సో చట్టాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పొడుగు నర్సయ్య, వీరస్వామి, షీటీం సిబ్బంది ఏఎస్సై ఆనందం, పార్వతి, రమేష్, శారద, సుప్రజ, భరోసా సిబ్బంది జ్యోత్స్న, రేణుక పాల్గొన్నారు.

విద్యార్థులను రోజూ స్కూళ్లకు పంపాలి

- జిల్లా విద్యాశాఖాధికారి రామారావు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూన్ 25 : తల్లిదండ్రులు తమ పిల్లలను రోజూ పాఠశాలలకు పంపేలా చూడాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు సూచించారు. మహబూబాబాద్‌లోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను మంగళవారం ప్రార్థన సమయంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాల సమయపాలన పాటిస్తూ విద్యార్థినులకు ఆదర్శంగా ఉంటూ.. వారు ప్రతిరోజూ వచ్చే విధంగా చూడాలన్నారు. విద్యాశాఖ క్యాలెండర్ ప్రకారం పాఠ్యాంశాలు బోధిస్తూ విద్యార్థులకు ఎప్పటికప్పుడు టెస్ట్‌లు నిర్వహించాలన్నారు. వర్షకాలం అయినందుకు విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మధ్యాహ్న సమయంలో విద్యార్థినీలకు అందించే భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఏ.వెంకటేశ్వర్లు. ఉపాధ్యాయులు శ్రీవాణి, గిరిజ, సునిత, వీణ, వసంత, రజియ, సంజీవ, రమేష్ పాల్గొన్నారు.

- బయ్యారం : జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు బయ్యారం మండలంలో పర్యటించారు. బయ్యారం బాలుర, బాలికల, వెంకట్రాంపురం, ఉప్పలపాడు ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవో తెలుగు బుక్స్‌లోని ముందుమాట పేజీని పరిశీలించారు. దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్న విద్యార్థుల వివరాలను సేకరించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి పిల్లలు బడికి వచ్చేలా చర్యలు చేపట్టాలని ప్రదానోపాధ్యాయులకు సూచించారు. అదే విధంగా పిల్లలకు గత ఏడాది 9వ తరగతిలో వచ్చిన మార్కుల కంటే ఈ ఏడాది పదో తరగతిలో 10/10 జీపి మార్కులు వచ్చేలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎంవో చంద్రశేఖర్ ఆజాద్, డీఎంఎల్‌టి రమేష్, ప్రదానోపాధ్యాయులు దేవేంద్రచారీ, లింగరాజు, శ్రీనివాస్‌రావు సిబ్బంది రవి, మోహన్‌బాబు, రమేష్, భాస్కర్, బాబులాల్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రార్థనలో పాల్గొని, ప్రసంగిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

- డీఎంహెచ్‌వో కళావతిబాయి



కురవి ఏకలవ్య గురుకులంలో వంట గదిని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో కళావతిబాయి

కురవి, జూన్ 25 : వర్షాకాలంలో విద్యార్థులకు జ్వరాలు, ఇతర అంటు వ్యాధులు ప్రబలకుండ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని డీఎంఅండ్‌హెచ్‌వోకళావతిబాయి అన్నారు. కురవిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్‌ను మంగళవారం ఆకస్మీకంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగది, పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. సిబ్బంది ఎటువంటినిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో అంబరీష, డాక్టర్ విరాజిత, సీహెచ్‌వో కృష్ణార్జునరావు, శ్రీనివాస్, గౌసోద్దీన్ పాల్గొన్నారు.

12క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

- ఇద్దరిపై కేసు నమోదు

గార్ల జూన్ 25 : మండల పరిధిలోని చిన్న సరిహద్దుతండా సమీపంలో గుట్టుచప్పుడు కాకుండా కొనుగోలు చేసి నిల్వ చేసిన బియ్యాన్ని నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో 28 బస్తాల్లో నింపిన 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారని ఎస్సైనిమ్మతోట జీనత్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం మేకల తండాకు చెందిన భూక్యా రమేష్, మాలోత్ రమేష్‌లు కలిసి మర్రిగూడెం పంచాయతీలోని చుట్టుపక్కల తండాల్లో కొనుగోలు చేసిన బియ్యాన్ని తరలించే సమయంలో పోలీసులకు పట్టుబడ్డారు. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఇరువురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జీనత్‌కుమార్ తెలిపారు.

అటవీ భూమిని ఆక్రమిస్తే సహించేది లేదు

- మహబూబాబాద్ రేంజ్ అధికారి జోత్స్నాదేవి
- అడవీలో మోహరించిన బలగాలు



నాయకపల్లి-బొల్లెపల్లి అటవీప్రాంతంలో మోహరించిన అటవీ శాఖ బలగాలు

గూడూరు, జూన్ 25 : అటవీ భూమిని ఆక్రమించాలని చూస్తే సహించేది లేదని, ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మహబూబాబాద్ రేంజ్ అధికారి జోత్స్నాదేవి అన్నారు. నాయకపల్లి-బొల్లెపల్లి అటవీప్రాంతంలో పోడు భూముల్లో చదును పనులను చేపట్టేందుకు అటవీశాఖ బలగాలు మంగళవారం మోహరించాయి. మహబూబాబాద్, గూడూరు, డోర్నకల్ రేంజ్‌లకు చెందిన అటవి సిబ్బంది పర్యవేక్షణలో చదును పనులు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా జ్యోత్స్నాదేవి మాట్లాడుతూ నాయకపల్లి-బొల్లెపల్లి అటవీప్రాంతంలో సుమారు 60ఎకరాల భూమిలో అటవీశాఖ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అడవులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. అతి త్వరలో అటవీభూమిని చదును చేసి మొక్కలు నాటిన అనంతరం బేస్ క్యాంప్ శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.

స్ట్రైకింగ్ ఫోర్స్ రేంజ్ అధికారి రాంమ్మూర్తి మాట్లాడుతూ పోడు భూముల పేరుతో అటవి భూములను ఆక్రమించాలని చూస్తున్నారని చెప్పారు. ఈ భూమికి సంబంధించి రైతులకు ఎవరికి కూడా హక్కు పత్రాలు లేవని పేర్కొన్నారు. అడవులను కాపాడడం, పెంచడం తమ కర్తవ్యమన్నారు. అడవులను సంరక్షించడం ద్వారా వన్యప్రాణులు, పశుపక్షాజులకు ఎంతో ఇబ్బందులు ఉండ వని చెప్పారు. అడవులు అంతరించిపోతే వాటి మనుగడ ప్రశార్థకంగా మారుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో డీఆర్వో మాధవి, సెక్షన్, బీట్ అధికారులు కిషన్‌రావు, శ్రీనివాస్, నవీన్, వెంకటేశ్వర్లు, హట్యసింగ్, శ్రీధర్, మంగతాయి, సుగుణ, లత, చంద్రయ్య, కొమ్మాలు, రవీందర్, మహేందర్, రమేష్ ప్రత్యూష పాల్గొన్నారు.

డోర్నకల్ అగ్నిమాపక శాఖ అధికారిగా వీరేష్



బాధ్యతలు స్వీకరింస్తున్న నలమాద వీరేష్

డోర్నకల్, జూన్ 25 : డోర్నకల్ సర్కిల్ ఫైర్ స్టేషన్ (ఎస్ఎఫ్‌వో) నలమాద వీరేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత పోలీస్‌శాఖలో కానిస్టేబుల్‌గా ఎంపికైన వీరేష్ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెంకటాపురం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబులుగా విధులు నిర్వహించారు. అనంతరం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డిపార్ట్‌మెంటల్ పరీక్ష ద్వార అగ్నిమాపకశాఖలో అధికారిగా ఉద్యోగం పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్నకల్ సర్కిల్ ఫైర్‌స్టేషన్ పరిధిలోని గార్ల, డోర్నకల్, సీరోలు మండలాల ప్రజలు అగ్నిప్రమాదాలు చోటు చేసుకున్న సమయంలో 101కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

డెంగీ.. కలవరం!



- 'నాలుగు వేరియంట్ల' వార్తలతో జనం బెంబేలు
- ఈ ఏడాది ఇప్పటి వరకు వంద కేసులు వెలుగులోకి!

వివరాలు 7లో..

లింగనిర్ధారణ, గర్భస్రావాలు చేస్తున్న ముఠా అరెస్టు

ముఠా నుంచి స్కానింగ్ మిషన్ స్వాధీనం

వివరాలు వెల్లడించిన హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ దేవేందర్‌రెడ్డి

హనుమకొండ టౌన్, జూన్ 25 : ఎలాంటి అనుమతులు లేకుండా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, గర్భస్రావాలకు పాల్పడుతున్న ముఠా ను హనుమకొండ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. కుమార్‌పల్లికి చెందిన జంగా రాజమణి ఓ మహిళకు లింగనిర్ధారణ పరీక్షలు చేయాలని హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో గతంలో నర్సుగా పనిచేసిన కాజీపేట మండలం కడిపికొండకు చెందిన బస్కె. స్రవంతిని ఆశ్రయించింది. అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న ములుగుజిల్లా పత్తిప ల్లికి చెందిన కాశిరాజు దీలిప్ సహకారంతో వేయి స్తంభాల ఆలయం సమీపంలోని ఓ ఏరియాలో బాధిత మహిళకు లింగనిర్ధారణ పరీక్షలు చేయ గా అమ్మాయిగా నిర్ధారణ అయింది. దీంతో గర్భస్రావం చేయించాలని రాజమణి స్రవంతిని కోరడంతో కాశిబుగ్గలోని ఓ ప్రేవేట్ ఆసుపత్రిలోని ల్యాబ్‌టెక్నిషియన్‌గా పనిచేస్తున్న ఏకుల నరేశ్ అనే వ్యక్తి నుంచి గర్భస్రావం అయ్యేందుకు మాత్రలు తీసుకొని బాధిత మహిళకు అందజేశారు. టాబ్లెట్స్ వేసుకున్న బాధిత మహిళకు ఆరోగ్యం క్షిణించడంతో మహిళను చికిత్స కోసం హనుమకొండలోని ఓ ఆసుపత్రిలో చేర్పించి అక్కడి నుంచి తప్పించుకున్నారు. జరిగిన విషయం బాధిత మహిళ వైద్యురాలికి తెలపడంతో జిల్లా వైద్యాధికారికి సదరు వైద్యురాలు సమాచారం చేరవేసింది. వైద్యాధికారి ఇచ్చిన ఫిర్యాదుతో హనుమకొండ పోలీసులు దర్యాప్తు చేపట్టి గర్భస్రావాలకు పాల్పడుతున్న ముఠా సభ్యులను అదుపులోకి తీసుకొని నిందితుల నుంచి స్కానింగ్ మిషన్, 3 సెల్‌ఫోన్‌లు, ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. కాగా, నిందితురాలు స్రవంతి గతంలో ఇదే తరహాలో గర్భస్రావాలకు పాల్పడటంతో ఇంతేజార్‌గంజ్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఇన్స్‌పెక్టర్ సతీష్, ఎస్సై శ్రావణ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల మధ్యలో గెస్ట్‌హౌస్?

రాత్రి సమయాల్లో డీజేల మోతలు

గ్రీవెన్స్‌లో కమిషనర్‌కు ఎల్బీనగర్ కాలనీ వాసుల ఫిర్యాదు

ఇంటి పేరిట అనుమతులు.. చాపకింద నీరులా కమర్షియల్ బిజినెస్

పోలీసులకు ఫిర్యాదు చేసిన బల్దియా అధికారులు

నిర్వాహకుడికి నోటీసులు జారీ



గెస్ట్‌హౌస్ మూసివేయాలని నిరసన తెలుపుతున్న స్థానికులు, ఇళ్ల మధ్యలో గెస్ట్‌హౌస్ నిర్వహిస్తున్న భవనం

వరంగల్ కార్పొరేషన్, జూన్ 25 : నిత్యం ప్రజల పలకరింపులు, రాకపోకల నడుమ ఉండే ప్రదేశం కలుషితంగా మారింది. ప్రజలు నివసించే ఇళ్ల మధ్య ఓ గెస్ట్‌హౌస్ హఠాత్తుగా పుట్టుకొచ్చింది. ఎలాంటి అనుమతులు లేకుండా ట్రిబుల్ బెడ్ రూం ఇంటిని గెస్ట్ హౌస్‌గా మార్చి విందులు, వినోదాలకు అప్పగించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతే కాకుండా రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో కాలనీవాసులు ముందుగా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడంతో ఏకంగా నగర పాలక సంస్థ కమిషనర్‌కు సోమవారం గ్రీవెన్‌సెల్‌లో కలిసి ఫిర్యాదు చేశారు. గెస్ట్‌హౌస్‌కు అనుమతులు ఎవరు ఇచ్చారు ? ఏలాంటి అనుమతులు ఇచ్చారు ? ఇంటి కోసమా లేక లాడ్జీ కోసం అనుమతులు ఇచ్చారా ? అని వినతి పత్రం ఇచ్చారు. రంగంలోకి దిగిన బల్దియా అధికారులు పూర్తి వివరాలు సేకరించి ఇంతేజార్‌గంజ్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. బాధితులు, పోలీసులు, మున్సిపల్ అధికారులు తెలిసిన వివరాల ప్రకారం.. గ్రేటర్ వరంగల్ 21వ డివిజన్ ఎల్బీనగర్ సమీపంలోని టెలికాం కాలనీలో ఎమ్డీ అయూబ్ అనే వ్యక్తి ఇంటిని గెస్ట్‌హౌస్‌గా మార్చారు. ఈ ఇంటికి బల్దియా నుంచి ఇంటికి హౌస్ పర్పస్‌గా అనుమతులు పొందాడు. అప్పటి జీడబ్ల్యుఎంసీ అధికారులు ఇంటి నెంబర్ 11-23-1171 జారీ చేశారు. ఇంటి నిర్వాహకుడు ప్రస్తుతం దుబాయ్‌లో ఉంటుండగా అతడి సోదరుడు ఇంటి నిర్వహణ చూసుకుంటు అద్దెలు వసూలు చేస్తున్నాడు. గతంలో ఈ ఇంటిని పైన, కింద రెండు అంతస్తులు కలిపి కుటుంబాలకు అద్దెకు ఇచ్చే వారు. కానీ యజ మానికి డబ్బు ఆశ కలిగి ఇంటిని ఒక్క సారిగా గెస్ట్ హౌస్‌గా మార్చారని చెబుతున్నారు. డబుల్ బెడ్‌రూం ఇంటిని కమర్షియల్ బెజినెస్ చేస్తూ నాలుగు రాళ్ల వెనకేసుకునే ప్రయత్నం చేశారు. గత మూడు మాసాలుగా గెట్ టూ గెదర్ పార్టీలకు, మీటింగులకు, అద్దెకు ఇస్తున్నట్టు ప్రచారం జరిగింది. శుభకార్యాలు లేని రోజు రాత్రి సమయాల్లో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అసాంఘిక కార్యకలాపాలుకు పాల్పడూ పెద్దగా అరుపులు, కేకలతో కునుకు లేకుండా చేస్తున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.

రాత్రి సమయాల్లో నిద్ర పోనివ్వరు!

ఇంటిని రాత్రి సమయాల్లో గెస్ట్‌హౌస్‌గా మార్చుతున్నారు. ప్రతీ రోజు దావత్‌లు, డీజేలు పెట్టి డ్యాన్స్‌లు చేస్తూ చుట్టుపక్కల వారికి నిద్ర లేకుండా చేస్తున్నారు. ఇదేమిటి? అని అడిగిన వారిపై దురుసుగా ప్రవర్తించడంతో పాటు దుర్భాషలాడుతున్నట్టు స్థానికులు వెల్లడించారు. రోజుకు రూ. 10 వేలు అద్దె ఇస్తే ఏదైనా చేసుకోవచ్చని అన్ని తాము చూసుకుంటామని నిర్వాహకులు హామీ ఇవ్వడంతో మూడు మాసాలుగా ఆ ఇంటిలో అసాంఘికం పెచ్చు మీరుతుందని స్థానికులు చెప్పారు.

గ్రీవెన్స్‌లో కాలనీవాసుల ఫిర్యాదు..

నగర నడి ఒడ్డున కాశిబుగ్గ ప్రాంతంలో అక్రమ గెస్ట్‌హౌస్ నిర్వహణపై స్థానిక టెలికం కాలనీ ప్రజలు బల్దియా గ్రీవెన్స్‌లో కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే కమిషనర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగిన చర్యలు చేపట్టాలని పబ్లిక్ హెల్త్ సీఎంహెచ్‌వో డాక్టర్ మల్లం రాజేష్‌ను ఆదేశించారు. నేరుగా సీఎంహెచ్‌వో రంగంలోకి దిగి సంబంధిత అధికారులు, సిబ్బందితో కలిసి దర్యాప్తు చేశారు. ప్రస్తుతం ఏఎస్ గెస్ట్‌హౌస్ నడుస్తున్న ఇంటికి రెసిడెన్షియల్ అనుమతి ఉందని ఇంకా ట్రేడ్‌లైసెన్స్, కమర్షియల్ నిర్వహణకు సంబంధించిన ఏలాంటి అనుమతులు లేవని గుర్తించారు. నిర్వాహకునికి నోటీసులు జారీ చేయాలని శానిటరి సిబ్బందిని సీహెంహెచ్‌వో ఆదేశించారు. నిర్వాహన నిలిపివేయాలని లేదంటే ఇంటి అనుమతులు రద్దు చేసి సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇండ్ల మధ్యలో గెస్ట్‌హౌస్ నిర్వహిస్తూ అక్రమ దందా సాగిస్తునట్టు, వెంటనే నిలిపి వేయించాలని సీఎంహెచ్‌వో రాజేష్ మంగళవారం ఇంతెజర్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించినట్టు తెలిపారు.

గెస్ట్‌హౌస్ తీయించండి

ఇళ్ల మధ్యలో మూడు మాసాల క్రితం గెస్ట్‌హౌస్ ఏర్పాటు చేసి రాత్రి సమయాల్లో డీజేలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో మాదిరిగానే డబుల్‌బెడ్ రూం ఇల్లును కుటుంబాలు నివసించేందుకు అద్దెకు ఇస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కాలనీ వాసులు అంటున్నారు. మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి గెస్ట్‌హౌస్ ముందు నిరసనకు దిగారు. నిర్వాహకునికి డబ్బు, రాజకీయ అండదండలతో ఇదంతా చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. పోలీసులు స్పందించి చర్యలు చేపట్టకపోతే సీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు


రైతులకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు

అర్హులైన వారి నుంచి దరఖాస్తుల స్వీకరణ

బాలసముద్రం, జూన్ 25: ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం సబ్సిడీలో డ్రిప్ అందిస్తుందని జిల్లా పట్టు, ఉద్యాన వన శాఖ అధి కారి సుద్దాల శంకర్ మంగళవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పాం, ఇతర ఉద్యానవన పంటల రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. గతంలో పండ్ల తోటలు, కూరగాయలు, మామిడి, మిరప, పలు రకాల పంటలు సాగు చేస్తున్న రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్ పరికరాలు గతంలో అందక పోవడంతో సొంత డబ్బులతో ఏర్పాటు చేసుకోవడంతో రైతులకు రుణభారం కలిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీ, ఎస్సీ, ఎస్టీ రైతు లకు 100 శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 80 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ పాం సాగు చేస్తున్న రైతులు మీ సేవల ద్వారా పట్టా పాసు బుక్, ఆధార్‌కార్డుతో దరఖాస్తు చేసిన రసీదుతో పాటు బ్యాంకు డీడీలు సదర్ కార్యాలయంలో అందించాలని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న 15 రోజులలో రైతులకు సబ్సిడీ సంబంధించిన డ్రిప్ మంజూరు చేయడం జరుగు తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు.

డెంగీ.. కలవరం!

- 'నాలుగు వేరియంట్ల' వార్తలతో జనం బెంబేలు
- ఉమ్మడి జిల్లాలో గతేడాది 821 పాజిటివ్ కేసుల నమోదు
- ఈ ఏడాది ఇప్పటి వరకు 100 కేసులు వెలుగులోకి!



వరంగల్ మెడికల్, జూన్ 25 : వానాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే కాలం. ముఖ్యంగా డెంగీ, మలేరియా లాంటి విష జ్వరాలు విజృంభించే కాలం. ప్రతీ ఏడు లాగే ఈ సారి కూడా డెంగీ, మలేరియా కేసులు ప్రజలను భయపెడుతున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా పాజిటివ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. గతంలో ఏజెన్సీకి పరిమితమైన దోమకాటు వ్యాధులు పట్టణీకరణ వాతావరణ మార్పులతో నగరాల్లోనూ విజృంభిస్తున్నాయి. రాష్ట్రానికి డెంగీ ముప్పు పొంచి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేయడంతో పాటు డెంగ్యూ కారక నాలుగు వేరియంట్లు రాష్ట్రంలో కనిపిస్తున్నట్లు వైద్య వర్గాలు వెల్లడిస్తున్నాయి. డీఈఎన్‌వి 1, డీఈఎన్‌వీ 2, డీఈఎన్‌వీ 3, డీఈఎన్‌వీ 4 ప్రభావం ఎక్కువగా ఉన్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. కొన్ని సార్లు రెండు మూడు వేరియంట్లు ఒకేసారి దాడి చేసే ప్రమాదం ఉన్నట్టు హెచ్చరించింది. ఫలితంగా డెంగీ బారన పడినవారంతా తీవ్రమైన ఇబ్బందులు పడతారని తెలిపింది. ఈ వార్తల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆస్పత్రిలో అవసరమైన కిట్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ ఏడాది ఇప్పటి వరకు 100కు పైగా డెంగీ పాజిటివ్ కేసులు నమోదైనట్టు గణాంకాల ద్వారా తెలుస్తోంది.

ఉమ్మడి జిల్లాలో ప్రస్తుత పరిస్థితిలా..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డెంగీ పాజిటివ్ కేసులు నమోదవుతూనే ఉన్నాయి. గతేడాది జిల్లా వ్యాప్తంగా 93 మలేరియా పాజిటీవ్ కేసులు, 821 డెంగీ పాజిటీవ్ కేసులు నమోదయినట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఏడాది జనవరిలో వరంగల్‌లో 12, హనుమకొండలో 6, ములుగు 5, మహబూబాబాద్ 2, భూపాలపల్లి 4 డెంగీ కేసులు నమోదయ్యాయి. ఫిబ్రవరి నెలలో వరంగల్‌లో 4, హనుమకొండలో 5, ములుగులో ఒకటి, జనగామలో 4, మహబూబాబాద్‌లో 5, భూపాలపల్లిలో ఒక కేసు నమోదైంది. మార్చిలో వరంగల్‌లో 6, హనుమకొండలో 3, ములుగులో 4, మహబూబాబాద్‌లో 4, భూపాలపల్లిలో 3 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఏప్రిల్‌నెలలో వరంగల్‌లో 6, హనుమకొండ 2, మహబూబాబాద్ 2, భూపాలపల్లి 5, మే నెలలో వరంగల్‌లో 3, హనుమకొండలో 2, జనగామలో ఒకటి, మహబూబాబాద్ 2 నమోదయ్యాయి. జూన్‌లో ఇప్పటి వరకు వరంగల్‌లో 3, హనుమకొండలో 3, ములుగు, జనగామ ఒక్కొక్క కేసు, భూపాలపల్లిలో రెండు డెంగీ పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

వైద్య పరీక్షలే కీలకం

డెంగీ నిర్ధారణలో వైద్య పరీక్షలే కీలకంగా మారాయి. ఐజీఎం పరీక్షలోనే కచ్చితత్వం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. కేవలం ప్లేట్‌లెట్ కౌంట్, డెంగీ స్ట్రిప్ టెస్ట్, సీరమ్ టెస్ట్ విధానంలో డెంగీని నిర్ధారించడం శాస్త్రీయం కాదని వైద్య ఆరోగ్యశాఖ స్పష్టం చేస్తోంది. ప్లేట్‌లెట్ సంఖ్య 20వేల లోపు పడిపోతే ప్రమాదకరమని గుర్తించాలని 15వేల కన్నా తగ్గితే మరణాలు సంభవిస్తాయని వైద్యులు చెబుతున్నారు. డెంగీ జ్వరం వస్తే తీవ్రతలు తగ్గించేందుకు చల్లని నీటిలో మెత్తని వస్త్రం లేదంటే స్పాంజీని ముంచి శరీరాన్ని తుడవాలి. తక్షణ శక్తినిచ్చే పౌడర్లు, పండ్ల రసాలు తాగించాలి. దీని వల్ల జ్వరతీవ్రత తగ్గి ప్లేట్‌లెట్స్ అదుపులోకి వస్తాయి. విధిగా ఫ్రైడేను ఫ్రైడేగా పాటించి పరిశుభ్రతను పాటించాలి. పగటిపూట దోమలు కుట్టకుండా చూసుకోవాలి. డెంగీ జ్వరం వచ్చిన వారిలో ఉన్నట్లుండి తీవ్ర జ్వరం, భరించలేని తలనొప్పి వస్తుంది. కళ్లు తెరవడం కూడా కష్టంగా ఉంటుంది. కదిపితే నొప్పి వస్తుంది. చర్మంపై దద్దుర్లు అయినట్లు కనిపించడం, కీళ్లనొప్పులు, కండరాల నొప్పులు ఉంటాయి. అధిక దాహం రక్తపోటు పడిపోవడం ఉంటుంది. డెంగీని గుర్తిస్తే 80 శాతం వరకు ఎటువంటి ప్రమాదం లేకుండా చికిత్స పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు.

ప్రైవేట్ ఆస్పత్రుల్లో దోపిడీ

ప్రతీ సంవత్సరం సీజన్ జ్వరాలతో బాధపడే రోగులను ప్రైవేట్ ఆస్పత్రులు దోపిడీ చేస్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. డెంగీ విషయంలో సాధారణంగా ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకపోతే 20 వేల వరకు ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గిన నష్టం లేదని, అనారోగ్య సమస్యలు ఉన్నప్పుడు 50 వేల వరకు ప్లేట్లెట్లు తగ్గిన ఇబ్బంది లేదని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చాలా కేసుల్లో సాధారణ జ్వరానికి చేసిన విధంగానే వైద్యం చేస్తే సరిపోతుందని అంటున్నారు. కానీ ప్రైవేట్ ఆస్పత్రులు 50 వేలకు పైగా ప్లేట్‌లెట్స్ ఉన్నప్పటికీ ఐసీయూలో ఉంచి ప్లేట్లెట్లు ఎక్కిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నాలుగైదు రోజులు ఉంచుకొని రూ.50వేల నుంచి రూ.2లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. సాధారణ రోగులకు అవసరం లేకున్నా ఆస్పత్రుల్లో ఉంచుకొని రూ. 30 నుంచి 50 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నట్లు సైతం ఆరోపణలు ఉన్నాయి. తప్పుడు డెంగ్యూ రిపోర్టులతో, ప్లేట్‌లెట్స్ తగ్గిపోతున్నాయని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదులు ప్రభుత్వానికి చేరుతున్నాయి.

ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గినా ఆందోళన వద్దు

డాక్టర్ కె.వెంకట రమణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, వరంగల్



ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గినా రోగులు ఆందోళన చెందవద్దు. 50వేల లోపు సంఖ్య తగ్గితే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మేమంతా అప్రమత్తంగా ఉన్నాం. సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయి. నిర్లక్ష్యం చేస్తేనే షాక్ సిండ్రోమ్‌లోకి వెళతారు. దోమతెరలు వాడాలి. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించాం. నర్సంపేట, వరంగల్, వర్ధన్నపేటలను యూనిట్లుగా తీసుకొని కీటక జనిత వ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టాం. దోమల నివారణకు ఉపయోగించే స్ప్రే అందుబాటులో ఉంది. ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నాం. పాజిటీవ్ కేసులున్నచోట చుట్టుపక్కల ఉన్న 50 మంది నుంచి రక్త నమూనాలు సేకరిస్తున్నాం. ఎంజీఎం, నర్సంపేటలలో బ్లడ్ బ్యాంకులున్నాయి. కేఎంసీలోని వైరాలజీ ల్యాబ్‌లో ఎన్ఎస్ 1, ఐజీఎం డెంగీ నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ ల్యాబ్‌లలో మాత్రమే పరీక్షలు చేయించుకుంటే మంచిది.

నిట్‌తో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎంవోయూ



ఎంవోయూ మార్చుకుంటున్న నిట్ డైరెక్టర్ సుబుధి, ఏఏఐ డైరెక్టర్ హజారీ, తదితరులు

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 25 : వరంగల్ జాతీయ సాంకేతిక సంస్థతో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సివిల్ ఏవియేషన్ రీసెర్చ్ ఆర్గనైజేషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం నిట్ క్యాంపస్‌లో నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, ఏఏఐ, బేగంపేట డైరెక్టర్ పీకే. హజారీలు ఎంవోయుపై సంతకాలు చేశారు. ఈ ఎంవోయుతో రెండు సంస్థల ఉద్యోగులు, విద్యార్థులు, ఇంజనీర్లు, రీసెర్చ్ ఫెలోలు, అధ్యాపకుల మధ్య పరస్పర సంబంధాలు మెరుగుపడుతాయని సుబుధి పేర్కొన్నారు. రెండు సంస్థలు సంయుక్తగా జ్ఞానాన్ని పంచుకోవడం, వృత్తిపరమైన అభివృద్ధి సమావేశాలు, వర్క్‌షాప్‌లు తదితర కార్యక్రమాలకు అంకురార్పణ జరుగుతందన్నారు. నిట్ విద్యార్థులు ఏఏఐలో శిక్షణ పొందుతూ విమానయాన రంగానికి సంబంధిత అవసరాలపై దృష్టిసారిస్తారన్నారు. రన్‌వే డిజైన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, సేఫ్టీ, ఇంటలిజెంట్ ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టమ్ తదితర అంశాలపై పరిశోధనలు, పరిష్కారాలు చేసే అవకాశం మెరుగుపడుతందన్నారు. ఈ కార్యక్రమంలో నిట్ వివిధ విభాగాల ప్రొఫెసర్లు, పరిశోధకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మందగించిన అన్నారం బ్యారేజీ పనులు

మహదేవపూర్, జూన్ 25: గత కొద్ది రోజులుగా ముమ్మరంగా సాగిన సరస్వతీ బ్యారేజీ (అన్నారం) పనులు మందగించాయి. వర్షాలు ప్రారంభం కావడంతో నెమ్మదించాయి. ఈనెల న పూణే నుంచి వచ్చిన నిపుణుల బృందం ఇక్కడే మకాం వేసి వివిధ పరీక్షలు చేపడుతోంది. సోమవారం సుందిళ్ల బ్యారేజీ వద్దకు వెళ్లి తిరిగి మంగళవారం అన్నారం చేరింది. పది రోజులపాటు పరీక్షలు చేపట్టాల్సి ఉండగా ఇప్పటికే ఐదు రోజులు పూర్తయ్యాయి. వర్షాల కారణంగా ఈ పనుల్లో వేగం తగ్గినట్టు తెలుస్తోంది.

'మేడిగడ్డ' వద్ద కొనసాగుతున్న మరమ్మతులు

మహదేవపూర్ రూరల్, జూన్ 25 : భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాకులో చేపట్టిన తాత్కాలిక మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. సీసీ బ్లాకుల పునరుద్ధరణ పనులు పూర్తి కాగా షీట్‌ఫైల్ అమరిక పనులు పూర్తికావొచ్చాయి. బ్యారేజీకి దిగువన సీసీబ్లాకులతో పాటు దాని కింద ఉన్న కంకర రాళ్లపై ఐరన్ నెట్ వేసే పనులు కొనసాగుతున్నాయి. మట్టి నమూనాల సేకరణతో పాటు గ్రౌటింగ్ పనులు కొసాగున్నాయి.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

- ఇంటి సమీపంలో మృతదేహం లభ్యం
- మేతకు తీసుకెళ్లిన గొర్రెపిల్ల కూడా మృత్యువాత
- భర్తే హతమార్చాడని ఆరోపిస్తున్న కుటుంబ సభ్యులు
- భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘటన



మృతి చెందిన సంఘటన స్థలంలో మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ నరేష్‌కుమార్, ఎస్సై సుధాకర్, ఇన్‌సెట్‌లో విస్లావత్ సుమతి (ఫైల్)

కృష్ణకాలనీ (భూపాలపల్లి), జూన్ 25: అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందింది. తన ఇంటి సమీపంలోనే ఆమె మృతదేహం లభ్యమైంది. భర్తే ఆ మహిళను హతమార్చాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగింది. మల్హర్ మండలం ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన గుగులోతు రాజు, సమ్మక్కల కుమార్తె సుమత (28) వివాహం భూపాలపల్లి పట్టణ పరిధిలోని ఫక్కీర్‌గడ్డకు చెందిన విస్లావత్ హతిరాంతో 2016లో జరిగింది. వీరికి ఒక కుమారుడు సౌమిత్, కుమార్తె తేజల్ ఉన్నారు. మంగళవారం ఉదయం ఇంటి సమీపంలోని ఓపెన్‌కాస్ట్-2 పరిసరాల వద్ద గొర్రెపిల్లను మేపడానికి సుమత వెళ్లింది. కొద్ది సేపటికే ఆ ప్రదేశంలో సుమత విగతజీవిగా కనిపించింది. మృదేహం మెడలో చున్నీ చుట్టేసి ఉండగా, ఆమె వెంట తీసుకెళ్లిన గొర్రె పిల్ల కూడా చనిపోయి ఉంది. ఈ విషయాన్ని భర్త హతిరాం గ్రామస్థులకు వచ్చి చెప్పాడు. తన భార్యతోపాటు గొర్రెను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారని హతిరాం చెప్పడంతో ఇంటి చుట్టుపక్కల వారు అక్కడికి వెళ్లి చూడగా సుమత విగత జీవిగా కనిపించింది. పక్కనే గొర్రె పిల్ల కళేబరం పడి ఉంది.

భర్తే హత్య చేశాడా..?

సుమత మృతిపై ఆమె కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ హత్యే అని ఆరోపిస్తున్నారు. సుమతతో ఏడాది కాలంగా హతిరాం చీటికిమాటికి గొడవ పడుతున్నాడని, మరో మహిళతో అతడికి వివాహేతర సంబంధం ఉందని అంటున్నారు. ఈ క్రమంలోనే అతడు భార్యను హత్య చేశాడని ఆరోపిస్తున్నారు. ఇంటి సమీపంలోని ఓసీ-2 పరిసర ప్రాంతానికి తన వెంట గొర్రెపిల్లను మేపడానికి సుమత వెళ్లిందని, కొద్దిసేపటికి హతిరాం కూడా అక్కడికి వెళ్లి ఆమెతో గొడవపడ్డాడని, మెడ చుట్టూ చున్నీ బిగించి హత్య చేశాడని అంటున్నారు. వెంట ఉన్న గొర్రెపిల్లను కూడా చంపేశాడని ఆరోపిస్తున్నారు. సుమత హత్య నెపాన్ని వేరే వ్యక్తుల మీద నెట్టేసేందుకు అతడు ప్రయత్నిస్తున్నాడని అంటున్నారు.

సంఘటన స్థలాన్ని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, భూపాలపల్లి, చిట్యాల సీఐలు నరేష్‌కుమార్, మల్లేష్ యాదవ్, ఎస్సై సుధాకర్ సందర్శించారు. సుమత మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భూపాలపల్లి వంద పడకల ఆస్పత్రికి తరలించారు. హతిరాంను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేష్ కుమార్ తెలిపారు.


డిసెంబరు నాటికి అమృత్ భారత్ రైల్వేస్టేషన్‌గా వరంగల్

- సికింద్రాబాద్ డీఆర్ఎం భరతేష్ కుమార్ జైన్
- విజయవాడ వరంగల్ మార్గంలో పనుల పరిశీలన

గిర్మాజీపేట, జూన్ 25 : అమృత్ భారత్ రైల్వేస్టేషన్ పథకం కింద రూ.18 కోట్లతో చేపట్టిన వరంగల్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు డిసెంబరు నాటికి, విజయవాడ-వరంగల్ లైన్ పనులు మార్చి 2025 నాటికి పూర్తవుతాయని సికిందరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్(డీఆర్ఎం) భరతేష్ కుమార్ జైన్ చెప్పారు. మంగళవారం డీఆర్ఎం విజయవాడ- వరంగల్ రైల్వేమార్గంలో విజయవాడ, మధిర, డోర్నకల్, మహబూబాబాద్, వరంగల్ రైల్వేస్టేషన్‌లలో జరుగుతున్న అభివృద్ధి పనులతోపాటుగా, రైల్వేస్టేషన్లలో వసతులను పరిశీలించారు. డోర్నకల్, మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లను పరిశీలించిన అనంతరం ప్రత్యేక రైలులో సాయంత్రం వరంగల్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. నాల్గవ ప్లాట్‌ఫాం, తినుబండరాల స్టాల్‌ను తనిఖీ చేసి చేశారు ప్రధాన ద్వారం వద్ద కాకతీయ తోరణం తరహాలోనే ఏనుగు విగ్రహాలతో కూడిన స్తంభాలు అద్భుతంగా తీర్చిదిద్దుతున్నట్లు అధికారులు డీఆర్ఎంకు వెల్లడించారు. మొదటి ప్లాట్‌ఫాంపై నూతనంగా అభివృద్ధి చేస్తున్న స్టేషన్ మేనేజర్ గది, వీఐపీ లాంజ్, ప్రయాణికుల వసతి మందిరాల నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం డీఆర్ఎం మాట్లాడుతూ అమృత్ భారత్ రైల్వేస్టేషన్ పథకం కింద రూ.18 కోట్లతో రైల్వేస్టేషన్ అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రెండు ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు సరిపోక పోతుండటంతో రూ.12కోట్ల జీఆర్‌పీ స్టేషన్ ముందు 3వ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. మిగిలిన రూ.6కోట్లతో నాలుగు ప్లాట్‌ఫారాలపై కవర్ షెడ్‌లు, ప్రయాణికుల విశ్రాంతి మందిరాలు, ప్రయాణికుల భోజన వసతుల కోసం రైల్వే కోచ్ రెస్టారెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్ఎం వివరించారు. డీఆర్ఎం పర్యటనలో ఏడీఆర్ఎం (నిర్మాణాలు) నాయుడు, సికిందరాబాద్, కాజీపేటలకు చెందిన వివిధ విభాగాల రైల్వే అధికారులు, వరంగల్ రైల్వేస్టేషన్ మేనేజర్ బాలరాజు, సీసీఐ రాజ్‌గోపాల్ అధికారులు పాల్గొన్నారు.



వరంగల్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులపై అధికారులతో మాట్లాడుతున్న డిఆర్ఎం



డోర్నకల్‌లో క్రూ బుకింగ్ లాబీలో రికార్డులను పరిశీలిస్తున్న బరేష్‌కుమార్‌జైన్

అప్రమత్తతతోనే రైలు ప్రమాదాల నివారణ



వరంగల్ రైల్వేస్టేషన్ అమృత్ భారత్ అభివృద్ధి పనులు పరిశీలిస్తున డీఆర్ఎం

డోర్నకల్ (మహబూబాబాద్ జిల్లా): విధి నిర్వహణలో ఉండే ఉద్యోగులు, లోకోపైలెట్‌లు, అసిస్టెంట్ లోకోపైలెట్‌లు అప్రమత్తంగా వ్యవహరించినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చునని దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ బర్తేష్‌కుమార్‌జైన్ అన్నారు. మంగళవారం విజయవాడ నుంచి ప్రత్యేక రైలు ద్వారా డీఆర్ఎం డోర్నకల్ జంక్షన్‌కు చేరుకున్నారు. జంక్షన్‌లోని రైల్వే క్రూ బుకింగ్ లాబీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం లోకో పైలెట్‌లు, అసిస్టెంట్ లోకో పైలెట్‌లు, రన్నింగ్‌స్టాఫ్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

రైళ్లను పునరుద్ధరించాలని వినతి..

డోర్నకల్ రైల్వే జంక్షన్‌కు వచ్చిన డీఆర్ఎంకు మాజీ డీఆర్‌యూసీసీ మెంబర్ షైనుపాష రైళ్లను పునరుద్దరించాలని కోరుతూ వినతి పత్రం అందించారు. కాజీపేట -డోర్నకల్, డో ర్నకల్-విజయవాడ, పెద్దపల్లి-విజయవాడ, విజయవాడ-పెద్దపల్లి, కాజీపేట-మణుగూరు, మణుగూరు-కాజీపేట ప్యా సింజర్ రైళ్లను గతంలో రద్దు చేశారని, వాటిని పునరుద్ధరించాలని కోరారు. ఏడీఆర్ఎం గోపాల్‌నాయక్, సీనియర్ డీసీ ఎం బాలాజీకిరణ్, సీనియర్ డీవోఎం మణికుమార్, సీనియర్ డీఈ టీఆర్‌ఎస్‌వో విష్ణువర్ధన్, ఎస్‌ఎం శోభన్‌ప్రసాద్, సీఅండ్ డబ్ల్యూ బాబు, డీఆర్‌యూసీసీ మాజీ సభ్యులు ఖాద ర్, జైన్‌సమాజ్ ప్రతినిధులు మహేందర్‌కుమార్‌జైన్, సుమీర్‌చందర్‌జైన్, పదం కుమార్‌జైన్, అభిషేక్‌జైన్ పాల్గొన్నారు.

- గార్ల : మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలుపుదల చేసి ప్రయాణికుల ఇబ్బందులను తీర్చాలని కోరుతూ డీఆర్ఎం భరత్‌కుమార్ జైన్‌కు మండల వాసులు కలిసి, వినతిపత్రం అందజేశారు.

కారు, ఆటో ఢీకొని వ్యక్తి దుర్మరణం



మృతి చెందిన సుధాకర్‌రెడ్డి

నెల్లికుదురు, జూన్ 25 : కారు, ఆటోను ఢీకొట్టడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కాచికల్ శివారు ఆకేరువాగు బ్రిడ్జి సమీపంలో మంగళవారం జరిగింది. ఎస్సై క్రాంతికిరణ్ కథనం ప్రకారం. తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామానికి చెందిన అనుమాండ్ల సుధాకర్ రెడ్డి (45) తొర్రూరు అమృత బేకరిలో పని చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆటోలో బ్రెడ్ ప్యాకెట్‌లను తొర్రూరు నుంచి నెల్లికుదురుకు తరలిస్తున్న క్రమంలో భద్రాది కొత్తగూడెం జిల్లా టేకులపెల్లి మండలం గోల్యతండాకు చెందిన మలోత్ వెంకటేష్ కారులో తొర్రూరు నుంచి నెల్లికుదురు వైపునకు వెళ్తుండగా, ఆటోను ఢీకొట్టడంతో ఆటోబోల్తాపడి సుధాకర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య అనుమాండ్ల సరిత ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించి, సుధాకర్‌రెడ్డి మృతికి కారకుడైన మాలోత్ వెంకటేష్ పై కేసు నమోదు చేశారు. మృతదేహన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్సై క్రాంతికిరణ్ పేర్కొన్నాడు.

మామను హతమార్చిన అల్లుడికి జీవిత ఖైదు

వరంగల్ లీగల్, జూన్ 25: కూతుర్ని వేధింపులకు గురి చేయడాన్ని నిలదీసిన మామను హత్య చేసిన నిందితుడు పోతరాజు వెంకటేశ్‌కు యావజ్జీవ కారాగార శిక్ష, రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ హనుమకొండ జిల్లా మొదటి అదనపు సెషన్సు జడ్జి బి.అపర్ణాదేవి మంగళ వారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. హసన్‌పర్తికి చెం దిన నిందితుడు పోతరాజు వెంకటేశ్‌తో నడికూడ మండలం కంఠాత్మకూరు గ్రామానికి చెందిన జక్కు ఎల్లయ్య కూతురు స్వాతితో 2013లో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు. పెళ్లి సమయంలో మెడికల్ షాపులో పనిచేసే తర్వాత ఖాళీగా ఉండి తరుచూ చిన్న చిన్న విషయాలకు భార్యతో గొడవ పడుతుండేవాడు. స్వాతి తండ్రి అప్పుడప్పుడు కూతురు ఇంటికి వెళ్లి ఖర్చుల నిమిత్తం డబ్బులు కూడా ఇస్తుండేవాడు. రెండుసార్లు పంచాయి తీలు కూడా నిర్వహించి గొడవ లేకుండా కలిసి ఉండాలని పెద్ద మనుషు లు సూచించారు. ఇదిలా ఉండగా 2020 అక్టోబరు 6న తన ఇంటికి వచ్చిన మామ ఎల్లయ్యను మద్యం తాపించేందుకు చెరువువద్దకు తీసుకెళ్లాడు. అనంతరం తనతో తెచ్చుకున్న గొడ్డలితో కట్టి చంపి చెరువులో పడేశాడు. మరునాడు పోలీసులు కేసు దర్యాప్తు చేసి నిందితుడు పోతరాజు వెంకటేశ్ తన మామ జక్కు ఎల్లయ్యను చంపినందుకు హత్యా కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువైనందున నిందితుడికి జీవితఖైదు, రెండు వేల రూపాయల జరిమాన విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించాలి



తనిఖీ నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్ బృందం

వరంగల్ మెడికల్, జూన్ 25 : అన్ని ప్రైవేటు ఆస్పత్రులు, క్లినిక్‌లు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం 2010లో పేర్కొన్న నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని నాల్గవ జోన్ టాస్క్ ఫోర్స్ బృందం అధికారి డాక్టర్ వి.రాజేశఖర్ తెలిపారు. మంగళవారం బృందం సభ్యులతో కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాలోని పలు ఆస్పత్రులు, క్లినిక్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఆస్పత్రి యాజమాన్యం తాము అందిస్తున్న సేవలు వివరాలు, డాక్టర్ల వివరాలు, సేవలకు సంబంధించిన ధరల పట్టికను అందరికి కనిపించేలా ప్రదర్శించాలన్నారు. ఫైర్ సేఫ్టీ, మెడికిల్ వ్యర్థాలకు సంబంధించి ప్రమాణాలకు అనుగుణంగా ఏర్పాట్లు ఉం డాలన్నారు. రికార్డులు సైతం సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బృం దం సభ్యులు కిరణ్‌రెడ్డి, నిరంజన్‌రావు, జి.ప్రసన్న కుమార్, వి.అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ డిపో నుంచి కొత్త బస్సు సర్వీసులు

బాలసముద్రం, జూన్ 25: వరంగల్ డిపో నుంచి గుంటూరు, కూకట్‌పల్లి, శ్రీశైలంలకు అదనంగా కొత్త ఏసీ రాజధాని సర్వీస్‌లను, సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభిస్తున్నట్లు వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి హనుమకొండ నుంచి ఉదయం 7 గంటల నుంచి గుంటూరుకు సర్వీస్ నడుపనున్నట్లు తెలిపారు. హనుమకొండ నుంచి కూకట్‌పల్లికి ఉదయం 5.30గంటలకు, సాయంత్రం 4.15 గంటలకు కూకట్‌పల్లి నుంచి హనుమకొండకు సర్వీస్ నడుపనున్నట్లు తెలిపారు. హనుమకొండ నుంచి శ్రీశైలంకు ఉదయం 7 గంటలకు, 10.30 గంటలకు శ్రీశైలం నుంచి హనుమకొండకు ఉదయం 7.40 గంటలకు, 8 గంటలకు కొత్త సూపర్ లగ్జరీ బస్సులు నడుపనున్నట్లు డిపో మేనేజర్ మహన్‌రావు తెలిపారు. ఈ కొత్త సర్వీసు బస్సులను ప్రయాణీకులు వినియోగించుకోవాలన్నారు.

బీపీఈడీ రీ షెడ్యూల్ పరీక్షల టైంటేబుల్ విడుదల

కేయూ క్యాంపస్, జూన్ 25 : కాకతీయ యూనివర్సిటీ బీపీఈడీ నాల్గవ సెమిస్టర్ పరీక్షల రీషెడ్యూల్‌ను మంగళవారం కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీరామోజు నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ చాడ రాధికారెడ్డిలు విడుదల చేశారు. జూన్ 29, జూలై 1, 3, 5వ తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు. కేయూ క్యాంపస్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఖమ్మంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

అటవీ భూములను కాపాడాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బొడ్డు కిరణ్

గూడూరు, జూన్ 25 : అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అడ్వకేట్ బొడ్డు కిరణ్, వెంగంపేట కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం వెంగంపేట గ్రామంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అటవీ భూములను యథేచ్ఛగా ఆక్రమించుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వెంగంపేట శివారులో గ్రామానికి సంబంధంలేని వ్యక్తులు అటవీ భూమిని ఆక్రమించాలని చూస్తున్నారని ఆరోపిం చారు. గ్రామా నికి సంబంధించిన కొంతమందికి ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అధికారుల పర్యవేక్షణ లోపం తోనే ఈ తరహా హక్కుపత్రాల జారీ జరిగిందని ధ్వజమెత్తారు. తునికాకు కూలీలకు సంబంధించిన బోనస్ డబ్బుల చెల్లింపుల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు. కూలీల అకౌంట్లలో పడాల్సిన డబ్బులు మధ్య దళారుల అకౌంట్లలో పడ్డాయని పేర్కొన్నారు. అటవీశాఖ అధికారులు పారదర్శకంగా వ్యవహరించి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బొడ్డు వెంకటయ్య, సాయిలు, స్వామి, యాకస్వామి పాల్గొన్నారు.



ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను కలిసిన కావ్య, శ్రీహరి

హనుమకొండ సిటీ, జూన్ 25 : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేను వరంగల్ లోకసభ సభ్యురాలు డాక్టరు కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఢిల్లీలో కలిసి శాలువాతో సన్మానించారు. ఎంపీగా కడియం కావ్య ప్రమాణ స్వీకారం చేయనున్న క్రమంలో ఖర్గే ఆమెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఆర్య వైశ్య విద్యార్థినులకు హాస్టల్ వసతి

వాసవి హాస్టల్ ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ గట్టు మహేశ్‌బాబు



వరంగల్ కల్చరల్, జూన్ 25 : ఆర్య వైశ్య విద్యార్థినులకు హైదరాబాద్‌లో హాస్టల్ వసతి కల్పిస్తున్నట్లు వాసవి హాస్టల్ ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ గట్టు మహేశ్‌బాబు తెలిపారు. వాసవి ఆర్య వైశ్య హాస్టల్ ట్రస్ట్ ఛైర్మన్ గంజి రాజమౌళి గుప్తా ఆధ్వర్యంలో నూతనంగా ఆధునిక వసతులతో బాలికల కోసం ప్రత్యేకంగా వసతి గృహం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ముషిరాబాద్, హైదరాబాద్‌లలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జులై 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే హాస్టల్‌లో ప్రవేశాల కోసం డిగ్రీ, పీజీ చదివే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అర్హులైన వైశ్య ప్రతిభావంతులైన విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 8099839966, 8341785462 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలని గట్టు మహేశ్‌బాబు సూచించారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కేసముద్రం, జూన్ 25 : రాష్ట్రంలోని గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న సుమారు 60వేల మంది కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం ఆధ్వర్యంలో ఎంపీడీవో రవీందర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీపీ కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి కె.భాస్కర్‌రెడ్డి, ఈరెల్లి మల్లేష్, కె.రంగయ్య పాల్గొన్నారు.

స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

కేసముద్రం, జూన్ 25 : మండల కేంద్రంలో ఓ ప్రైవేటు పాఠశాల నిబంధనలకు విరుద్ధంగా మరోపేరుతో నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ, ప్రభుత్వం గుర్తింపును రద్దు చేయాలనే డిమాండ్‌తో ఈ పాఠశాల ఎదుట మంగళవారం డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రవణ్ మాట్లాడారు. స్థానిక ఎస్‌వీవీ స్కూల్ శ్రీచైతన్య పేరును వాడుకుంటూ వారు సూచించిన సెలబస్‌తోనే కొనసాగుతోందని ఆరోపించారు. సంఘం రాష్ట్ర కోకన్వీనర్లు మున్నా గణేష్, జిగర అనిల్, ఉప్పుల శివ, అనిల్, నవీన్, ఉమంత్, రాజు, మజిత్, రవి పాల్గొన్నారు.

'చలో వరంగల్‌ను సక్సెస్ చేయండి'

నెహ్రూసెంటర్, జూన్ 25 : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో జూలై 7న వరంగల్‌లో నిర్వహించే మాదిగ ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయాలని ఆ సంఘం జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య పిలుపునిచ్చారు. మానుకోటలోమంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండీరజియా, కత్తుల రేణుక, పాషా, యాకయ్య, పులి సోమయ్య, దాసరి సంజీవ, కోమర రమేష్, నందిపాటి రాఘవులు, ఈదురు సైదులు, నందిపాటి చరణ్, గుండెల సరిత, బోడ సుమిత్ర, రామరాజు పద్మ, భూక్య కైక, కోళ్ల చంద్రకళ, సంధ్య పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ జిల్లా జనరల్ కౌన్సిల్ పోస్టర్ ఆవిష్కరణ

కేసముద్రం, జూన్ 25 : మహబూబాబాద్‌లో ఈనెల 26న జరిగే అఖిల భారత రైతుకూలి సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని కోరుతూ కేసముద్రంలో మంగళవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భట్టు నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందుల కొరత సృష్టించి, బ్లాక్‌లో విక్రయించే వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి కొట్టం అంజయ్య, బట్టమేకల రాజు, మిట్టగడుపు వెంకన్న, బండి రాజు, శ్రీను, కిషన్ పాల్గొన్నారు.

పనస మొక్కలు పంపిణీ

కేసముద్రం, జూన్ 25 : మండలంలోని పెనుగొండ శివారు నర్సింహులగూడెం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కొడిపాక రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం హై బ్రీడ్ పనస మొక్కలను పంపిణీ చేశారు. ఖాళీ స్థలం ఎక్కువగా ఉన్న ఇళ్లకు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెరుమాండ్ల ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటా మిషన్ భగీరథ సర్వే

- ప్రత్యేక యాప్‌లో వివరాల నమోదు
- తొర్రూరు మండలంలోని 29 గ్రామాల్లో 100 శాతం పూర్తి

తొర్రూరు రూరల్, జూన్25 : ప్రతీ ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే సంకల్పంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2016 ఆగస్టు 6న మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా ప్రతీ ఇంటింటికి మిషన్ భగీరథ కనెక్షన్ ద్వారా నల్లా ఏర్పాటు చేసి, తాగునీటిని అందిస్తున్నారు. ప్రస్తుతం ఆ పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు తాగునీరు ఏ మేరకు ప్రజలకు అందుతోంది, ఇంకా ఎంతమందికి అందించాలి, ఎన్ని కనెక్షన్లు ఇవ్వాలి తదితర అంశాలపై అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు కొన్ని రోజులుగా ఇంటిం టా మిషన్ భగీరథ సర్వే చేపడుతున్నారు. ప్రత్యేకంగా ఉన్న యాప్‌లో నల్లా కనెక్షన్ దారుల వివరాలు, ఆధార్‌కార్డు నెంబరు, సెల్ నెంబరు, ఫోటోలు, చిరునామాలు, కనెక్షన్‌లేని వారి వివరాలు, యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఇప్పటి వరకు తొర్రూరు మండలంలోని 29 గ్రామాల్లో 100శాతం వరకు సర్వే పూర్తయినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. అయితే పంచాయతీ కార్యదర్శులు మిషన్ భగీరథ లాగిన్ ఐడీ ద్వారా వచ్చిన కనెక్షన్ల వివరాలు, గ్రామంలో ఉన్న ఇళ్ల వివరాలు తక్కువగా ఉండడం, యాప్‌లో అధికంగా వివరాలు ఉండటతో పంచాయతీ అధికారులు నివ్వెరపోతున్నారు. దీంతో ఎక్కువగా వచ్చిన వారి వివరాలు ఆరా తీస్తూనే యాప్‌లోని వారి వివరాలు నమోదు చేస్తున్నారు.

మిషన్ భగీరథ యాప్‌లో ఎక్కువ కనెక్షన్లు



కంఠాయపాలెంలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో సిలార్ సాహెబ్

మిషన్ భగీరథ పథకం ద్వారా రూ.20 కోట్ల వ్యయంతో మండలంలోని 29 గ్రామాలకు 97 మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా 78 కిలోమీటర్ల మేరా ఇంట్రాకనెక్షన్ల ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, గృహాలకు ఉన్న 13,745 కనెక్షన్లకు నీరు సరఫరా అవుతున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు. మిషన్‌భగీరథ లాగిన్ ఐడీ ద్వారా పంచాయతీ కార్యదర్శులకు అందిన కనెక్షన్లు 13,745, ఉండగా కార్యదర్శులు గ్రామాల్లో ఇళ్ల వద్దకు వెళ్లిచేసిన సర్వేప్రకారం 10,709 కనెక్షన్లు ఉన్నట్లు తేలింది. దీంతో మిషన్ భగీరథ (ఎం.బీ) లాగిన్ ఐడీ, పంచాయతీ కార్యదర్శులు (పీ.ఎస్) చేసిన సర్వే ప్రకారం మిషన్ భగీరథలో 3,036 కనెక్షన్లు ఎక్కువగా ఉన్నట్లు వెల్లడవుతోంది. కాగా, 10,709లో కొంత మంది వలస వెళ్లిన వారు ఉండగా, యాప్‌లో పేర్లులేని కొత్తవారి పేర్లు కనెక్షన్ల కోసం నమోదు చేసినట్లు ఎంపీడీవో సిలార్ సాహెబ్ వెల్లడించారు. అందులో కొన్ని గ్రామాల్లోని వివరాలు అమ్మాపురం గ్రామంలో ఎం.బీలో 879 ఉండగా, జీపీలో 690 ఇళ్లు ఉండగా పీఎస్ సర్వేలో 540 కనెక్షన్లు ఉండగా ఎం.బీ ఐడీలో 150 కనెక్షన్లు ఎక్కువగా ఉన్నాయి. హరిపిరాల గ్రామంలో ఎం.బీలో 1004 కనెక్షన్లు ఉండగా జీపీలో 766 ఇళ్లకు గాను కార్యదర్శుల సర్వేలో 489 ఉండగా మిషన్‌భగీరథ ఐడీలో 277 కనెక్షన్లు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. ఇలా మండల వ్యాప్తంగా ఇంటింటి సర్వేలో భాగంగా 3,036 కనెక్షన్లు మిషన్ భగీరథ లాగిన్ ఐడీలో అధికంగా ఉన్నాయి.

మిషన్ భగీరథ కనెక్షన్లపై సర్వే చేస్తున్నాం..

సిలార్ సాహెబ్, ఎంపీడీవో తొర్రూరు

గ్రామాల్లోని ప్రజలకు అందించే మిషన్ భగీరథ కనెక్షన్లపై గత పది రోజులు పంచాయతీ కార్యదర్శులతో చేస్తున్న సర్వేవంద శాతం పూర్తయింది. అందులో మిషన్ భగీరథ లాగిన్ ఐడీలో ఉన్నడేటాకు, చేసిన సర్వే డేటాకు మధ్య తేడాలు వస్తున్నాయి. కార్యదర్శులు చేసిన సర్వేలో ఆధార్ కార్డులు, ఫోన్‌నెంబర్లను నమోదు చేసి యాప్‌లో నమోదు చేశారు. కాగా, మిషన్ భగీరథ కనెక్షన్లు 3,036 కనెక్షన్లు అధికంగా ఉన్నాయి. వాటికి సంబంధించిన రిమార్కులు, కొత్త కనెక్షన్ల వివరాలతో నివేదిస్తాం.

జల జీవన్‌మిషన్ డేటాను సరి చేయడానికి సర్వే

శ్రీనివాస్, మిషన్ భగీరథ డీఈ, తొర్రూరు

గ్రామాల్లో చేపట్టిన సర్వే జల జీవన్‌మిషన్ (జేజేఎం) యాప్‌లోని డేటాను సరి చేయడానికి ఆధార్ కార్డులతో అప్‌లోడ్ చేస్తారు. మిషన్ భగీరథ డేటాకు, జేజేఎం డేటాల మధ్య ఉన్న తేడాను సరి చేసిన తరువాత కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయి.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

మహబూబాబాద్ రూరల్, జూన్ 25 : సికింద్రాబాద్ తండా, చంద్రుతండాలో మానుకోట రూరల్ ఏఎస్సై కుమారస్వామి ఆధ్వర్యంలో మంగళవారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. సికింద్రాబాద్ తండాకు చెందిన జరీనా ఇంట్లో 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయగా 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

- కేసముద్రం, జూన్25 : కేసముద్రం స్టేషన్ కట్టు కాల్వతండాలో పోలీసులు గుడుంబా స్థావరాలపై ఎస్ఐ-2 రాజయ్య ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 10 లీటర్ల గుడుంబా సీజ్ చేయగా, 200 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోశారు. ఈ దాడుల్లో పీసీలు వెంకన్న, రాజు, అరుణ పాల్గొన్నారు.
- గూడూరు : కొత్తతండాలో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. 20 గుడుంబాను స్వాధీనం చేసుకుని 180 లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సీహెచ్.నగేష్ మాట్లాడుతూ మహబూబాబాద్‌ను గుడుంబా రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.
- గంగారం : మండలం విస్తృతంగా సారా తయారు చేసి విక్రయిస్తున్న జంగాలపల్లిలో మంగళవారం స్థానిక ఎస్ఐ రవికుమార్ నేతృత్వంలో దాడులు చేసి 200 లీటర్ల పంచదార పానకం ధ్వంసం చేసి 15 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. జంగాలపల్లిలో కొందరు సారా తయారు చేయవద్దని చెప్పినా వినకుండా సారా తయారు చేసి విక్రయిస్తున్నారని అన్నారు. సారా తయారు చేసేవారు వారి పద్ధతి మార్చుకోకపోతే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంమూర్తి

మహబూబాబాద్ టౌన్, జూన్ 25 : రాజ్యాంగ రక్షణ, హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలకు సన్నద్ధం కావాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో మంగవారం చింత ఎల్లయ్య అధ్యక్షతన కేవీపీఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాంమూర్తి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ పదేళ్ల పాలన దళితులు పాలిట శాపంగా మారిందని, దేశ వ్యాప్తంగా దళితులపైన దాడులు, దౌర్జన్యాలు పెరిగి పోయాయని విమర్శించారు. రాజ్యాంగం రద్దుకు కుట్రలు చేస్తున్నారని దేశ ప్రజలంతా వాటిని తిప్పికొట్టాలన్నారు. మహబూబాబాద్‌లో జూలై 21, 22 తేదీల్లో కేవీపీఎస్ జిల్లాస్థాయి సామాజిక చైతన్య శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నాయకులు మందుల మహేందర్, శేషం ప్రశాంత్, పులిపాక నాగరాజు, మల్లెష్, ఎల్లయ్య, వెంకన్న, రాములు, వెంకట్, ప్రసాద్, ఖాదార్‌బాబా, జానీ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాంమూర్తి

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

కేసముద్రం, జూన్ 25 : అమినాపురం శ్రీ భూనీళా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మూడోరోజు స్వామివారి కల్యాణాన్ని అర్చకులు కిడాంబి నరసింహన్ దేశికన్, కృష్ణకిషోర్ త్రిపాఠి బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం బాలభోగం, వేద విన్నపం, చతుస్థానార్చనలు, నిత్యవిధి హోమం, పూర్ణాహుతి, బలిహరణం, విశ్వక్సేన ఆరాధన, కళ్యాణం నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో మహా అన్నదానం చేశారు. సాయంత్రం యాగశాలలో హోమం, శ్రీవారి అశ్వవాహన సేవ ఆలయం నుంచి మోహన్‌టాకీస్ వరకు ఊరేగింపుతో కోలాటాలతో వైభవంగా నిర్వహించారు. ఊరే గింపులో తమ ఇంటి ముందుకువచ్చిన స్వామివారికి మహిళలు మంగళహారతులతో పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు వినయ్ మిశ్రా, ఆలయ ధర్మకర్తలు వోలం రాజేశ్వర్‌రావు, బచ్చు పరమేశ్వర్, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, వద్దిరాజు దేవేందర్, అంబటి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ వోలం చంద్రమోహన్, బాణాల నాగరాజు, లక్కాకుల నర్సయ్య, వోలం శ్రీనివాసరావు, శ్రీరాం సంతోష్ పాల్గొన్నారు.



అమినాపురం వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడుదాం

- గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, జూన్25 : మాజీ ప్రధాని, దివంగత ఇందిరాగాంధీ జూన్ 25న భారతదేశానికి ఎమర్జెన్సీ విధించి భారత దేశచట్టాలను మార్చిన రోజును చీకటిరోజు (బ్లాక్‌డే)గా నిర్వహిస్తున్నట్లు గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్ ఆపార్టీ కార్యాలయంలో మంగళవారం బ్లాక్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పాతరేసి, నియంతృత్వపు పోకడలు పొడసూపి దేశమంతా అధికార దాహమనే చీకటిని నింపి స్వతంత్రాన్ని ఖూనీచేసి స్వేచ్ఛను సమాధి చేసి రాజ్యాంగాన్ని పరిహసించిన రోజును ప్రతీ ఒక్కరు బ్లాక్‌డేగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు, మొసంగి మురళి, మాధవపెద్ది శశిశర్దన్‌రెడ్డి, కొణతం పెంటయ్య, దార ఇందుభారతి, సింగారపు సతీష్, వేముల కొమ్మాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కల్యాణ్‌నాయక్

బొడ్రాయి ప్రతిష్ఠా వార్షిక ఉత్సవాలకు ముస్తాబు

కురవి, జూన్ 25 : బొడ్రాయి (గ్రామదేవత) ప్రథమ సంవత్సర ఉత్సవాలకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గత సంవత్సరం కురవి గ్రామంలో బొడ్రాయిని ప్రతిష్ఠించగా, ఈ సంవత్సరం బొడ్రాయికి ప్రథమ వార్షిక ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. బొడ్రాయి ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ వద్ద ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆడపడుచులు బొడ్రాయికి నీరు పోసేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా అర్చకులు బుక్క వీరన్న మాట్లాడుతూ ఆడపడుచులంతా బొడ్రాయి మహోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నిషేధిత ఫెస్టిసైడ్స్‌ను విక్రయిస్తే క్రిమినల్ కేసులు

దంతాలపల్లి, జూన్ 25 : ఫర్టిలైజర్ షాపులో నిషేధిత పెస్టిసైడ్స్‌తో పాటు ఫర్టిలైజర్స్‌ను అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఇన్‌చార్జ్ ఏవో మంజుఖాన్ హెచ్చరించారు. మంగళవారం అధికారుల బృందం సభ్యులు దంతాలపల్లి మండలకేంద్రంలోని పలు ఫర్టిలైజర్స్‌లో ఆకస్మికంగా తనిఖీలు చేసి, రిజిష్టర్లను పరిశీలించారు. నిషేధిత గడ్డిమందులు, ఇతర నిషేధిత మందులను అమ్మొద్దన్నారు. రైతులకు తప్పక రసీదులు ఇవ్వాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు దీక్షిత్‌కుమార్, సందీప్, శిరీష పాల్గొన్నారు.


అనారోగ్యంతో మునిసిపల్ కార్మికుడి మృతి

తొర్రూరు, జూన్25 : తొర్రూరు మునిసిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న బూడిద శ్రీను (40) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. శ్రీను మృతదేహానికి మునిసిపల్ చైర్మన్ రాంచంద్రయ్య, వైస్‌చైర్మన్ సురేందర్‌రెడ్డి, వివిధ వార్డుల కౌన్సిలర్‌లు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెదగాని సోమయ్య శ్రీను మృతదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించి ఆర్థిక సాయం చేశారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్, సీఐటీయూ నాయకులు బొల్లం అశోక్ తమ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీను కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. కుటుంబసభ్యులకు పీఎఫ్ ద్వారా రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. కౌన్సిలర్‌లు దొంగరి రేవతి శంకర్, గజానంద్, జైసింగ్, అనిల్, నాగరాజు, శ్రీను, శంకర్, యాకయ్య, ప్రశాంత్, సూరి పాల్గొన్నారు.

గార్లలో సీనియర్ నాయకుడు పతంగి సత్యనారాయణ..

గార్ల, జూన్ 25 : మండల కేంద్రంలో ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకుడు సొసైటీ డైరెక్టర్ పతంగి సత్యనారాయణ గత మూడురోజులుగాఅనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృత్యువాత పడ్డాడు. ఈ ప్రాంతంలో మూడుసార్లు గార్ల సొసైటీ డైరెక్టర్ గెలిచి రైతులకు సేవలు చేస్తూ మండలకేంద్రంలో స్థిరపడి జీవనం సాగిస్తున్నాడు మూడురోజుల కిందట షుగర్, బీపీ ఎక్కువ కావడంతో మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. సత్యనారాయణ మృతికి మండలంలోని పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటించారు.

'నాసిరకం విత్తనాలను అరికట్టాలి'



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

తొర్రూరు, జూన్ 25 : నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని కోరుతూ అఖిల భారత రైతు కూలీ సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ వర్షాలు ముందుగా పడటంతో రైతులు వ్యవసాయ పనులు ముందుగా చేపట్టారని, తొర్రూరు డివిజన్ పరిధిలోని ఎరువులు, విత్తనాల వ్యాపారులు నకిలీ విత్తనాలు అంటగడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విత్తనాలు మొలకెత్తకపోవడంతో అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులు నష్టపోతున్నారని, వ్యవసాయశాఖ అధికారులు పూర్తి స్థాయిలో తనిఖీలు చేపట్టకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగన్న, మనోజ్, వినయ్, రాములు, దర్గయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

'వాగ్దానాలను విస్మరించిన బీజేపీకి గుణపాఠం చెప్పిన ప్రజలు'

కేసముద్రం, జూన్ 25 : వాగ్దానాలను విస్మరించి రైతులు, కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరించిన బీజేపీకి ఇటీవలె జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ సీట్లు తగ్గించి దేశ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని సీపీఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, నిర్మాణ బాధ్యుడు గునిగంటి రాజన్న అన్నారు. కేసముద్రంలో మంగళవారం ఆ పార్టీ మండల సమావేశం గొడిశాల వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా పార్టీల వ్యవహారంతో విసిగిపోయిన ప్రజలు కమ్యూనిస్టుల వైపు చూస్తున్నారని అన్నారు. కేసముద్రంలో వచ్చే నెల 3 నుంచి 5 వరకు నిర్వహించే పార్టీ జిల్లా తరగతులను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు మార్తినేని పాపారావు, తాడబోయిన శ్రీశైలం, బొబ్బాల యాకూబ్‌రెడ్డి, అల్లుగొండ సావిత్ర, పోతరబోయిన ఉప్పలయ్య, ముద్రకోల శ్రీను పాల్గొన్నారు.

ఎంపీ బలరాంనాయక్ ప్రమాణస్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

మరిపెడ, జూన్ 25 : మానుకోట ఎంపీ బలరాంనాయక్ ప్రమాణస్వీకారానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ హాజరై ఎంపీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళవారం ఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌లో ఎంపీ బలరాంనాయక్ ప్రమాణస్వీకారం చేయగా ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ హాజరై ప్రమాణస్వీకారోత్సవం అనంతరం కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జిల్లాలోని పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

'కూలీలకు సమగ్ర వేతన చట్టం చేయాలి'

దంతాలపల్లి, జూన్ 25 : వ్యవసాయ రంగంపై ఆధారపడిన రైతాంగానికి ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సమగ్ర వేతన చట్టాన్ని అమలులోకి తేవాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజంపల్లి వీరన్న డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. వలసల నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సెగ్గెం యాకయ్య, నాయకులు ఉప్పలయ్య, నాగయ్య, వెంకన్న, లింగయ్య, ప్రవీణ్, శ్రీను, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు మంజూరు చేయాలి

మహబూబాబాద్ రూరల్, జూన్ 25 : అర్హులైన పేదలందరికి తక్షణమే కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సామ రజిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం సరఫరా చేయడంతో పాటు నిత్యావసర వస్తువులను అందించాలని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, గృహజ్యోతి లాంటి పథకాలు పేదలకు అందడం లేదని వెంటనే రేషన్‌కార్డులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారికి వినతిపత్రం అందించారు. కృష్ణ, శ్రీను, కల్యాణ్, రాము, మల్లేశం, కల్పన, సరిత, ఉపేంద్ర, మునీత పాల్గొన్నారు.

రైల్వే ఆస్పత్రి డాక్టర్‌కు సన్మానం

డోర్నకల్, జూన్ 25 : డోర్నకల్ రైల్వే ఆస్పత్రిలో వైద్యాధికారిగా పనిచేస్తున్న సునీల్‌నాయక్ తన వృత్తిపట్ల అంకితభావంతో పనిచేస్తూ రైల్వే ఉద్యోగస్తుల మన్ననలు పొందుతున్నారు. ఈ సందర్భంగా డోర్నకల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యులు సునీల్‌నాయక్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మజ్దూర్ యూనియన్ నాయకులు ఖాజాబాబు మాట్లాడుతూ సునీల్‌నాయక్ అందరికి అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలందించడం అభినందనీయమన్నారు. మజ్దూర్ యూనియన్ నాయకులు చరణ్‌నాయక్, అంజయ్యయాదవ్, సత్యనారాయణ, బాలాజీ, సుందర్, రమేష్ పాల్గొన్నారు.

నీటిపంపు చుట్టూ చెత్తాచెదారం

- ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

చిన్నగూడూరు, జూన్ 25 : మండలంలోని ఉగ్గంపల్లిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ముందు ఉన్న నీటి పంపు చుట్టూ చెత్తాచెదారం పేరుకపోయాయి. పాఠశాల విద్యార్థులు నీటి అవసరాలను ఆ నీటిపంపు ద్వారానే తీర్చుకుంటున్నారు. ఇం కుడు గుంత లేకపోవడంతో మురుగునీరు ఇంకకపోవడంతో దుర్వాసన వెదజల్లు తుందని స్థానికులు వాపోతున్నారు. వాతావరణం మారడంతో దోమలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు పరిశీలించి శుభ్రం చేయించాలని కోరుతున్నారు.



పిచ్చి మొక్కల మధ్య ఉన్న నీటిపంపు వద్ద ప్లేట్లు కడుగుతున్న విద్యార్థులు

డోర్నకల్ బంధం చెరువు సర్వే

డోర్నకల్, జూన్25 : డోర్నకల్ మునిసిపల్ శివారులోని బంధం చెరువులో మంగళవారం రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. చెరువు శిఖం ఎంత మేర ఉన్నదో నిర్ధారించడానికి అధికారులు సర్వే చేపట్టారు. బంధం చెరువులో ఆక్రమణలు జరిగాయని రైతులు రెవెన్యూ, ఇరిగేషన్‌శాఖలకు ఫిర్యాదు చేయడంతో సర్వే చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సర్వే నివేదికను జిల్లా అధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

పెద్దవంగరలో స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపిక

పెద్దవంగర, జనవరి 25 : స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం క్రీడా పోటీలను మండల నోడల్ అధికారి బుదారపు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసంతో పాటు విద్యార్థులలో పోటీతత్వం, స్నేహభావం పెరుగుతుందన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే క్రీడల్లో రాణిస్తేనే ఉన్నత చదువుల్లో క్రీడల్లో మంచి పునాది వేసినట్లవుతుందన్నారు. క్రీడల్లో రాణించిన వారికి విద్య, ఉద్యోగాల్లో మెండుగా అవకాశాలు లభించి, బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. మండలస్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచెర్ల ప్రభాకర్, బొజ్జ సురేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

- కురవి : తెలంగాణ రాష్ట్ర క్రీడాపాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశానికి కురవిలో మండలస్థాయి ఎంపికలు నిర్వహించారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు 30 మంది ఈ సెలక్షన్స్‌కు హాజరయ్యారు. ఇందులో చెగువేరా, అమృత, మంజుల, మేఘమాల, కార్తీక్, అశ్విన్, గాంధర్విక ఏడుగురు విద్యార్థులను జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు రాగం వీరభద్రం, ప్రేమ్‌కుమార్, జ్యోతి, కాశీనాథ్, సునీల్, కమల్‌కిశోర్, జ్యోతి పాల్గొన్నారు.

మరిపెడ హైస్కూల్లో..

మరిపెడ : హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలను మరిపెడ హైస్కూల్లో మంగళవారం పీడీలు రాజకుమారి, రమ నిర్వహించారు. ఈ పోటీలకు మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. బాలురు 20మంది, బాలికలు 20మందిని జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈనెల 29న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోఆ పోటీలు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు. మరిపెడ హైస్కూల్ హెచ్ఎం అనంతరావు, ఉపాధ్యాయుడు రాంమోహన్, పీడీలు రాజకుమారి, రమ, రాంబాబు, స్వప్న, జనార్ధనాచారి తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ కార్యకర్తల రక్తదానం

మరిపెడ, జూన్ 25 : మండల యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం మానుకోట జిల్లా ఆస్పత్రికి 40 యూనిట్ల రక్తదానం ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీర్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని మరిపెడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. పలుగ్రామాల నుంచి హాజరైన యువకులు రక్తం దానం ఇచ్చారు. అనంతరం రఘువీర్‌రెడ్డిచే కేక్‌కట్ చేయించి ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. రక్తదాన శిబిరంలో జిల్లా ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు. నాయకులు అఫ్సర్, శ్రీకాంత్ రెడ్డి, గుగులోత్ రవి, కొంపెల్లి సురేందర్, అల్వాల ఉపేందర్, వెంకటసాయి, గండి వీరభద్రం, బోర గంగయ్య, గౌతమ్, విజయ్ పాల్గొన్నారు.